# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 256 | హైదరాబాద్ | శనివారం | 01- 02 -2025 | పేజీలు - 6 | వెల.4/-


# ప్రపంచంలో మూడో

# ఆర్థికశక్తిగా భారత్

- మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి
- సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం
- వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
- స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
- 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు
- 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం
- 3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం
- కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'
- ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం
- పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

2 లో

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:



సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ది చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. మిగతా 2లో..

# చెల్లని వేయినోటు కెసిఆర్

- తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు
- పదేళ్లలో 7లక్షల కోట్లు అప్పు చేసి..దనిక రాష్ట్రమని అబద్ధాలు
- ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా..ఎవరేం చేశారో తేలుద్దాం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కెసిఆర్
- మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సిఎం రేవంత్ రెడ్డి



2 లో

# కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

- పిట్టలదొర మాటలు కట్టిపెట్టి ప్రజల్లో తిరగాలి
- సమస్యలు తెలుసుకుని మాట్లాడితే సమాధానం చెబుతాం
- కెసిఆర్ గంభీర వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

2 లో



# గజిబిజిగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్

- రెండు విధానాలతో చెల్లింపు దారుల్లో గందరగోళం
- సరళీకరణ కోసం దేశ ప్రజల ఎదురుచూపు




న్యూఢిల్లీ,జనవరి31ప్రజాక్షేత్రం:

2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ను, ఫిబ్రవరి 1న, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమర్పించబోతున్నారు. ఈ బడ్జెట్ లో, కేంద్ర ప్రభుత్వం, దేశ ఆర్థిక విధానాల బ్లూప్రింట్‌ను వెల్లడిస్తుంది. పన్ను చెల్లింపుదార్లు ఈసారి బడ్జెట్ పై అధిక అంచనాలతో ఉన్నారు. పన్ను రేట్లు, రాయితీలు / మినహాయింపులపై మిగతా 2లో...

## ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను

# ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు : సజ్జనార్

హైదరాబాద్,జనవరి31ప్రజాక్షేత్రం:

విదేశీ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ తదితర యాప్‌లకు ప్రచారం చేస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారు. రాష్ట్రంలో వీటిపై నిషేధం ఉన్నా.. అవేవీ పట్టనట్లుగా సోషల్ మీడియాలో డబ్బులకు కక్కుర్తిపడి ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పడంతో గ్యాంబ్లింగ్ కు అలవాటైన వేలాది మంది యువత తమ జీవితాలను నాశనం మిగతా 2లో..



## బిఆర్ఎస్ హయాంలో

# పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



- ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ది చేశాం
- ఉమ్మడి ఎపిలో పట్టణాల తీరు అధ్వాన్నం
- కాంగ్రెస్ హయాంలో మళ్లీ యధాతథ స్థితి
- తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కెటిఆర్

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

బిఆర్ఎస్ హయాంలో పట్టణాల అభివృద్ధికి మిగతా 2లో...

# నేను కొడితే మామూలుగా ఉండదు

- గట్టిగా కొట్టడం నాకు అలవాటు
- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పుడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు
- జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు

2 లో



# చెల్లని వేయినోటు కెసిఆర్

రంగారెడ్డి,ప్రజాక్షేత్రం:

ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు ..గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ. 18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధి కారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారని విమర్శలు గుప్పించారు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటు న్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటే. మీరో.. నేనో తేల్చుకుందాం. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారు. ఎవరూ బాధపడటం లేదు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం' అని సీఎం వివరించారు. తెలంగాణను ధనిక రాష్ట్రంగా మార్చినట్లు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. తెలంగాణను అప్పుల గండం నుంచి గట్టెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు. అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమే. ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం.. రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు..ఆయన గంభీరంగా చూస్తున్నడట.. ఎవరిని చూస్తున్నావ్? అచ్చోసిన ఆబోతుల్లా కొడుకు, అల్లుడిని ఊరిమీదకు వదిలిండు. జహంగీర్ పీర్ దర్గాకు, వేములవాడ రాజన్నకు నిధులు ఇస్తానని మోసం చేసినవ్.. పాలమూరును ఎరవేసి ఎండబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్.. మాప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ జరిగింది, రైతు భరోసానూ ఇస్తున్నం.. మార్చి 31 లోగా రూ.10 వేల కోట్లు రైతు భరోసా వేస్తాం.. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తాం.. మొదటి ఏడాదిలోనే 55142 ఉద్యోగ నియామకాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. నీ నాయకత్వంపై నీకు నమ్మకం ఉంటే అసెంబ్లీకి రా.. కొడితే బలం గా కొట్టడం సంగతి పక్కకు పెడితే సరిగ్గా నిలబడటం నేర్చుకో.. ట్విట్టర్ లో ఈయనకు లైకులు ఎక్కువ వచ్చాయని చెప్పుకుంటుండు.. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన సోషల్ మీడియాలో లైకులు వచ్చా యని చెప్పుకుంటుండు అంటే ఆయన మానసిక స్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. కేసీఆర్ ముందు నీ కొడు కును, అల్లుడిని దారిలో పెట్టుకో.. బీసీ కులగణన, మాదిగ వర్గీకరణపై ఫిబ్రవరి మొదటి వారంలో అసెంబ్లీ పెడుతున్నాం.. పొంకనాలు కొట్టుడు కాదు.. దమ్ముంటే అసెంబ్లీకి రా మాట్లాడుకుందాం.. ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్‌కు ప్రజలతో బంధం తెగిపోయింది.. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి నోటు.. కేసీఆర్ మమ్మల్ని అభినందించడానికి నీకు మనసు రాకపోతే ఫామ్ హౌస్ లోనే పడుకో' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

మెదటిపేజీ తరువాయి

స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రి మ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్ యాన్ ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎం ఈల కు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది.ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటు చేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అంది స్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహ కార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారా యన్నారు.సరి హద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదా నికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతు లు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారు లను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందా లన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియ మించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చా ం. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధా నాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహి ళలకు రిజర్వే షన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పి స్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షల మంది మహిళలనులక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది భావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్ధతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

# కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలి

హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

కేసీఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నామని మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఫామ్ హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. లేక అసెంబ్లీకి వస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీకి రాకుండా ఎక్కడికి పోతాడో చూద్దామని అన్నారు. అసెంబ్లీకి వస్తే అప్పుడు మాట్లాడతామని అన్నారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రతిపక్షనేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, తానున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. 13 నెలల పాటు ఫామ్ హౌస్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదన్నారు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలని చెప్పారు. ప్రజా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని అన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదని.. ఫామ్ హౌస్ దాటలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా రాలేదని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజల్లోకి రాలేదని చెప్పారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని విమర్శించారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదని చెప్పారు. పదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదని చెప్పారు. ప్రజా తీర్పును శిరసావహిస్తున్నామని కూడా ప్రకటించలేదని మండిపడ్డారు. 'ప్రజలు ఏదో నమ్మి ఓటేశారని అంటున్నావు. వాస్తవాలు గ్రహించి నీ గడీల పాలన వద్దనుకుని ప్రజలు నిన్ను నీ కుటుంబాన్ని ఛీత్కరించారు. పథకాలు అమలు కాలేదని ఫామ్ హౌజ్‌లో కూర్చొని మాట్లాడటం కాదు. ఇప్పటికైనా ప్రజల్లోకి రావాలనే మేమంటున్నాం. అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదే పదే ఆహ్వానించారు. 80 వేల పుస్తకాలు చదివినారన్నారు. మీ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని అసెంబ్లీకి రమ్మంటే ఎందుకు రాలేదు. 2020 రెవెన్యూ చట్టం దేశానికే ఆదర్శమని ప్రకటించిన మీరు భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిన నాడైన అస్సెంబ్లీకి వస్తారని ఆశించాం. నీ ఫామ్ హౌజ్‌కు కరెంటు కోతలెక్కడివి. లెక్కలు తీద్దామా. ఏ రోజు ఎంత కరెంటు సరఫరా అయింది. ఎంత సరఫరా అవుతుంది. నీ ఫామ్ హౌజ్‌కు నీ÷-లళెక్కడివి. రైతు భరోసా ఇచ్చిందే మేము. రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా. నీవం టున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అదదె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేది. రైతుల రుణమాఫీ కోసం రూ.20 వేల కోట్లు ఇచ్చిన సంగతి కళ్లకు కనిపించడం లేదా..? అభివృద్ధి మీద చర్చకు సిద్ధమా. .? ఏదైనా మాట్లాడితే దానికొక ప్రాతిపదిక ఉండాలి. ముస్లింలను కాంగ్రెస్ వాడుకుంది అంటు న్నావు. వాడుకుని వదిలేసే చరిత్ర కేసీఆర్‌ది' అని మంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## గజిబిజిగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్

మెదటిపేజీ తరువాయి

ప్రకటనల కోసం ఎదురు చూస్తున్నారు. పాత ఆదాయ పన్ను విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి ప్రకటించవచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. గత కొన్నేళ్లుగా, భారతీయ పన్నుల విధానంలో చాలా కీలక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం, మన దేశంలో రెండు ఆదాయ పన్ను వ్యవస్థలు ఉన్నాయి. సంప్రదాయంగా వస్తున్న పాత పన్ను విధానానికి ప్రత్యామ్నాయంగా, 2020లో, కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ డేటా ప్రకారం, ఆదాయ పన్ను పత్రాలు దాఖలు చేస్తున్న వ్యక్తిగత పన్ను చెల్లింపుదార్లలో 73 శాతం మంది కొత్త పన్ను విధానాన్ని అనుసరిస్తున్నారు. ఆదాయ పన్ను చట్టంలో సెక్షన్ 80అ కింద, రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడులను మీ మొత్తం ఆదాయం నుంచి తీసివేయవచ్చు. తద్వారా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం తగ్గుతుంది. ఉదాహరణకు, మీ ఆదాయం రూ.6 లక్షలు / మీరు రూ. 1.5 లక్షలను 80అ కింద పెట్టుబడి పెడితే, పన్ను పరిధిలోకి వచ్చే మీ ఆదాయం రూ.4.50 లక్షలు అవుతుంది, మీరు పను చెల్లించాల్సిన అవసరం లేదు. వార్షికాదాయం రూ. 6.50 లక్షల వరకు ఉన్నా మీరు పన్ను నుంచి పూర్తి మినహాయింపు పొందవచ్చు. రూ. 5 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు / సెక్షన్ 80అ కింద రూ. 1.50 లక్షల వరకు పెట్టుబడిపై మినహాయింపు లభిస్తుంది. అంటే మీ రూ. 6.50 లక్షల ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదు.పాత పన్ను విధానంలో స్లాబ్ రేట్లు ప్రకారం రూ. 2.50 లక్షల వరకు ఆదాయంపై పూర్తిగా పన్ను మినహాయింపు ఉంది. రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షల మధ్య ఆదాయంపై 5 శాతం పన్ను, రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల మధ్య ఆదాయంపై 20శాతం పన్ను, రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఆదాయంపై 30శాతం పన్ను, సీనియర్ సిటిజన్ (60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) కొన్ని అదనపు తగ్గింపులు పొందవచ్చు. పాత పన్ను విధానంలో, మీ ఖర్చులను లెక్కించడంలో మీకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మీ ఆదాయాన్ని ప్లాన్ ప్రకారం ఖర్చు చేస్తే, పన్ను ఆదా చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. కానీ ఇది సంక్లిష్టమైన పక్రియ / అందరికీ సులంభంగా అర్థం కాదు. కొత్త వ్యవస్థలో పన్ను దాఖలు చేయడం సులభం. ఇందులో మీరు ఎలాంటి పెట్టుబడి లేదా వ్యయానికి సంబంధించిన లెక్కలు సమర్పించాల్సిన అవసరం లేదు. పాత విధానంలో, మీ పెట్టుబడులు / ఖర్చుల వివరాలు ఇవ్వాలి,

ఇది కొంచెం గజిబిజిగా ఉంటుంది. పన్ను రేట్లు - పాత విధానంలో, పన్ను రేట్లు కొంచెం ఎక్కువగా ఉన్నాయి. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉండగా, రూ. 3 లక్షల వరకు ఆదాయంపై పన్ను లేదు, రూ. 6 లక్షల వరకు ఆదాయంపై కేవలం 5శాతం పన్ను మాత్రమే. ఫ్లెక్సిబిలిటీ- పాత విధానంలో, వివిధ పెట్టుబడులు / ఖర్చుల ద్వారా పన్నును తద్వారా మీ ఆదాయాన్ని ఆదా చేసుకోవచ్చు. కొత్త వ్యవస్థలో ఈ సౌలభ్యం లేదు. కానీ. పన్ను స్లాబ్‌లలో తగ్గింపు కారణంగా పన్ను తక్కువ పడుతుంది. మీ ఆదాయం, ఖర్చులు / పెట్టుబడి పద్ధతులపై ఇది ఆధారపడి ఉంటుంది. మీ ఆదాయం తక్కువగా ఉంటే / పన్ను ఆదా చేసే ఎలాంటి పెట్టుబడి లేకపోతే, కొత్త పన్ను విధానం అతనికి ప్రయోజనకరంగా ఉంటుందని టాక్స్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. మీరు పన్ను ఆదా చేయడానికి ఖఖఈ, ఇఒ÷ూ, ఔఖా లేదా ఇతర పథకాలలో పెట్టుబడి పెడితే, పాత పన్ను విధానాన్ని ఎంచుకోవడం సమంజసం. ఇందులో, పన్ను మినహాయింపుల ద్వారా ఎక్కువ ప్రయోజనాలు పొందుతారు.

## ఆన్ లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తే కఠిన చర్యలు : సజ్జనార్

మెదటిపేజీ తరువాయి

చేసుకుంటున్నారు. విదేశీ ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరికలు చేసింది. మీ ఇన్‌ఫ్లూయెన్స్‌తో గ్యాంబ్లింగ్‌కు అమాయకుల జీవితాలు బలి చేయొద్దని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తాజాగా ట్వీట్ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేంద్ర ప్రభుత్వం గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. యువతను ఆన్‌లైన్ పందేలు, జూదం వైపు పురిగొల్పితే వినియోగదారుల రక్షణ చట్టం-2019, ఐటీ చట్టం- 2000 సెక్షన్ 79 ప్రకారం నేరమని హెచ్చరించింది అని సజ్జనార్ పేర్కొన్నారు. అయినా కొంత మంది ఇన్‌ఫ్లూయెన్సర్లు తమ స్వలాభం కోసం ఇష్టారీతిన ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తుపెట్టుకోండి మీరంతా శిక్షార్హులు. మాకు లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు.. మేం ఏం చేసిన నడుస్తుందని అనుకుంటే పొరపాటే. సమాజ శ్రేమస్సును దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లను ప్రమోట్ చేయడం ఆపండి. స్వార్థానికి పోయి అమాయకుల ప్రాణాలకు బాధ్యులు కాకండి అని సజ్జనార్ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు తేల్చి చెప్పారు.

# నేను కొడితే మామూలుగా ఉండదు

గజ్వేల్,జనవరి31ప్రజాక్షేత్రం:

తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలోబీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. 'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగిన్లటైంది.

తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. భారాస హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయింది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయి. మరో నాలుగు నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. భూముల ధరలు బాగా పడిపోయాయి, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకెళ్తున్నారు. మళ్లీ పాత కాంగ్రెస్ మొపైంది. విద్యుత్ కోతలు ఉన్నాయి, తాగునీరు సరిగా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టులను పండపెట్టారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల కోసం పోరాడదాం. ఇప్పుడే కరెంటు కోతలు ఉంటే.. ఏప్రిల్, మే లో ఎలా ఉంటుందో? రాజ్యం అంటే ఇలానే ఉంటుందా? ఏడాది పూర్తయింది.. ఎండగట్టాలని మన వాళ్లు అంటున్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ బహిరంగసభ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగడదాం. నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నాను. కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు. నేను ఎన్నో ప్రభుత్వాలను చూశాను కానీ, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎడాదిలోనే ఇంత వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చింది. కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే జనాలు కొట్టేలా ఉన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి?

కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు' అని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటంతో దిగివచ్చిన పొగాకు ఆలయన్స్ కంపెనీ యాజమాన్యం

- క్వింటాలుకు 15 నుండి 18 వేల రూపాయలు ఇవ్వాలి
- పొగాకు బేళ్లను సిఆర్ చేసే విధానాన్ని మానుకోవాలి
- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్.



**ఓర్వకల్,జనవరి 31 (ప్రజాక్షేత్రం):**

ఓర్వకల్ మండల పరిధిలోని నన్నూరు గ్రామం సమీపంలో ఉన్న పొగాకు అలయన్స్ కంపెనీ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న,సిఐటియు మండల అధ్యక్షుడు షాజహాన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మల్లేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలో ఈ సంవత్సరం




వేలాది ఎకరాలలో పొగాకు పంటలు వేశారని అయితే పంట చేతికి వచ్చేసరికి పొగాకు కంపెనీల యాజమాన్యం రైతులను వివిధ రకాల పేర్లతో నల్లగా ఉందని తేమ ఎక్కువగా ఉందని చెబుతూ అటువంటి వాటిని" రీ" బెయిళ్ చేసి లేదా నామమాత్రమైన రేటు రూ.7 వేల నుండి రూ.10 వేల వరకు ఇస్తూ బాగా ఉన్న పొగాకు కు రూ.10వేల నుండి రూ.15,500 దాకా రేటు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ రైతులను అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం పొగాకు కంపెనీలు రైతులకు ఆశ చూపి పొగాకు పంట వేస్తే లక్షలాది రూపాయలు ఆదాయం వస్తుందని నమ్మబలికి క్వింటాలుకు రూ.16 నుండి రూ.18 వేలు ఇస్తామని అగ్రిమెంట్ చేసుకుని ఇప్పుడు రైతులకు నష్టదాయకం కలిగించే విధంగా చర్యలు చేపట్టడం దారుణమని విమర్శించారు రైతులు ,కౌలు రైతులు ఎకరాకు రూ.80 వేల నుండి లక్ష వరకు ఖర్చుపెట్టి పొగాకు సాగు చేశారని దిగుబడి ఎకరాకు 8 నుండి 10 కింటాలు వస్తుందని అన్నారు కంపెనీ యాజమాన్యం రేటు రూ.7 నుండి రూ.15 వేల మధ్యలో వేస్తున్నారని దీనివల్ల రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక లబోదిబోమంటున్నారని అన్నారు కంపెనీ యాజమాన్యం గత సంవత్సరం16 -18 వేల రూపాయలు క్వింటాలకు ఇచ్చారని ఈ సంవత్సరం ఏకంగా 4 నుండి.7 వేల రూపాయలు తగ్గించడం దారుణమని అన్నారు ఇప్పటికైనా ఆలయన్స్ యాజమాన్యం క్వింటాలుకు 15 నుండి 18 వేల రూపాయలు రేటు వేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పొగాకు రైతులను కూడగట్టి ఆందోళన చేపడతామని హెచ్చరించారు అనంతరం పొగాకు కంపెనీ యాజమాన్యం రావడంతో ఆయనతో రైతు సంఘం బృందం మాట్లాడి రైతుల డిమాండ్లను వివరించారు ఆయన స్పందించి ఈరోజు నుండి సాధ్యమైనంత వరకు 15 వేల రూపాయలు నుండి రేటు తగ్గకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు గిడ్డయ్య దస్తగిరి, దానమయ్య, సిద్దయ్య, సంజీవ,బజీర్,మాసుం భాష, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు రీ సర్వే చేయాలి

- సంగిశెట్టి క్రిస్టఫర్



**వలిగొండ,జనవరి 31 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాలలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇందిరమ్మ ఇండ్లలో చాలా అవకతవకలు జరిగాయని టియు జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు రాకపోవడం దురదృష్టకరమన్నారు.ఇండ్ల లిస్టులో పేర్లు రాలేదని అన్నారు.ఇండ్లు ఉన్న వారి పేర్లే లిస్ట్ లో రావడం పట్ల తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. అధికారులు సర్వే ఏవిధంగా చేశారని అన్నారు నిరుపేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని అన్నారు.

## అత్యంత ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సీతారామ ఉమా రామ లింగేశ్వర స్వామి తీర్థ మహోత్సవం

- పరసు పోస్టర్ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా



**గాజువాక,జనవరి 31(ప్రజాక్షేత్రం):**

ఫిబ్రవరి రెండో తారీకు జరిగే శ్రీ శ్రీ శ్రీ సీతారామ ఉమా రామలింగేశ్వర స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక పల్లా శ్రీనివాస్ విచ్చేసి పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గాజువాక ఉత్సవ కమిటీ సారధ్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండో తారీఖున జరిగే శ్రీ సీతారామ ఉమా రామలింగేశ్వర స్వామి తీర్థం మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొంటారని పార్టీలకు అతీతంగా ఈ పరసు జరుగుతుందని అంగరంగ వైభవంగా గాజువాక పరసు అత్యద్భుతంగా జరుగుతుందని చుట్టుపక్కల గ్రామస్తులు అందరికీ కూడా ఆనందదాయకంగా ఉంటదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య,తిప్పల గురుమూర్తి రెడ్డి,వైసిపి గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,వార్డు కార్పొరేటర్స్ 76 వార్డ్ కార్పొరేటర్ గంధం శీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దీపారాధన



**వలిగొండ,జనవరి 31 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులతో కలసి వాసవి మాత కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు. కుంకుమార్చన మరియు దీపారాధన ఘనంగా నిర్వహించారు.

## పెబ్బేరులో బండలాగుడు పోటీలు

- ఘనంగా చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు.
- బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మెగారెడ్డి.



**వనపర్తి,జనవరి 31 (ప్రజాక్షేత్రం):**

పెబ్బేరులో నిర్వహించిన బండలాగుడు పోటీలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై సీనియర్ విభాగానికి చెందిన వృషభ రాజుల పోటీలను ప్రారంభించారు. అనంతరం చౌడేశ్వరి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి కండువా మెడలో వేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరులో చౌడేశ్వరి దేవి జాతరను పురస్కరించుకొని రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దాలుగా నిలుస్తున్నాయని అన్నారు.ఆ తర్వాత ఎద్దుల బండి, వృషభాలను ఆయనకు కానుకగా అందజేశారు.

## పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం పై అందరితో చర్చించాలి

- సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు




**విశాఖపట్నం,జనవరి 31(ప్రజాక్షేత్రం):**

సింహాచలం పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం,కోర్టులు ఇచ్చిన తీర్పులను పరిగణలోకి తీసుకోవాలని, అలాగే పంచ గ్రామాలలోని రైతుల,ప్రజా సంక్షేమ సంఘాలు ,స్థానిక సంస్థల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకొని శాశ్వత పరిష్కారం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు ప్రభుత్వానికి సూచించారు.శుక్రవారం జగదాంబ దారి సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పంచ గ్రామాలలో రైతుల ఆధీనంలో ఉన్న,సాగులో ఉన్న భూములకు వారే హక్కుదారులు అన్నారు. సింహాచలం దేవస్థానం కు 540 ఎకరాలు మాత్రమే ఉన్నాయని, మిగిలిన భూములపై హక్కు లేదన్నారు. అయితే 1997లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు జీవో ప్రకారం,రైతుల భూములపై సింహాచలం దేవస్థానానికి హక్కు కల్పించినట్లు అయిందన్నారు. ఆ జీవోను వ్యతిరేకిస్తూ కోర్టులో కొన్ని కేసులు వేయటం జరిగిందని, సిపిఎం పార్టీ తరపున కూడా కేసు వేశామన్నారు. కేసులపై కోర్టులు పలు తీర్పులు ఇచ్చాయన్నారు.తీర్పులు అమలు చేయవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించే అన్నారు.అయితే ఇప్పటికైనా ప్రభుత్వం 12,149 కుటుంబాలకు మేలు కలిగే విధంగా చర్యలు తీసుకోవటాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.జగన్, బి.వెంకటరావు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణం కోసం గద్దరన్న పాటుపడ్డారు: కిచ్చెన్న

**తుక్కుగూడ,జనవరి 31(ప్రజాక్షేత్రం):**

ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమం చేసి... రాజ్యాధికారం సాధ్యమని భావించే గద్దరన్న కాంగ్రెస్‌లో చేరారని కేఎల్ఆర్ అన్నారు. దివంగత నేత, గాయ కుడు గద్దర్‌గారి జయంతి ఉత్సవం సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాంస్కృతిక బృంద కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న,లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.సమసమాజం అభివృద్ధి చెంది బీదత్వం లేని కుటుంబాలుగా మారా లని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఓటుహక్కుతో మార్పు సాధ్యమని ఆఖరి జీవితంలో కాంగ్రెస్‌లో చేరారని కేఎల్ఆర్ తెలిపారు.గద్దరన్నకు ఆరోగ్యం బాగోలేక పోతే ఆపరేషన్ కోసం వెంటనే ఆస్పత్రిలో జాయిన్ కావాలని సూచించినట్లు కిచ్చెన్న గుర్తు చేసుకున్నారు.ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గద్దర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించటం గొప్ప విషయమన్నారు కేఎల్ఆర్.గద్దరన్న మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిచెన్న లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గారు, దీప భాస్కర్ రెడ్డి,కాకి ఈ శ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, రాజరాజేశ్వరి దేవా లయం కమిటీ చైర్మన్ అల్లే కుమార్, ఇజ్రాయిల్,ఆవుల యాదయ్య, పాండు నాయక్, రాజు నాయక్,సేవియా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## వలిగొండ బాలిక గృహమును తనిఖీ చేసిన సివిల్ జడ్జ్ ఎం ఉషశ్రీ


**వలిగొండ,జనవరి 31 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఉష శ్రీ శాంతి నిలయం బాలికల గృహాన్ని తనిఖీ చేసి, వసతులు ఏర్పాట్లు భోజనం, డార్మెటరీ,బాత్రూంలను తనిఖీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకి ఎలాంటి లోటు రాకుండా ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా పిల్లలకి సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానల్అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి,అడ్వకేట్ రోసి,మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇన్చార్జి బాలగోని సాయి దీప్,పారా లీగల్ వాలంటీర్స్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీడర్ ఛానల్‌లో పూడికతీత పనులను మస్టర్లను తనిఖీ చేసిన ఎంపీడీవో శ్రీనివాసులు



**ఓర్వకల్,జనవరి 31 (ప్రజాక్షేత్రం):**

ఓర్వకల్లు మండలం పరిధిలోని ఓర్వకల్లు గ్రామం మరియు కన్నమడకల,బ్రాహ్మణపల్లి, తిప్పాయపల్లి గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కింద చేపట్టబడిన ఫీడర్ ఛానల్ లో పూడికతీత పనులను సందర్శించి మస్టర్లు తనిఖీ చేయడం జరిగినది.ఉపాధి హామీ కూలీలకు రోజుకు కనీసవేతనం వచ్చే లాగున కలిసికట్టుగా పనిచేయవలెనని కూలీలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శ్రీనివాసులు,ఏపీఓ కుమార సాయి నాథ్,టి ఏ మరియు ఆయా గ్రామ పంచాయతీల క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## గద్దర్ ఫ్లెక్సీ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి




**వనపర్తి,జనవరి 31(ప్రజాక్షేత్రం):**

విప్లవ యుద్దనౌక,ప్రజాకవి గద్దరన్న జయంతి సందర్భంగా శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఘన నివాళి అర్పించారు.పెబ్బేరు పట్టణ కేంద్రం సుభాష్ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరై గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కాంక్షించి నిరుపేదల అభ్యున్నతికి విప్లవ గల మెత్తిన గద్దర్ ఎల్లకాలం ప్రజల గుండెల్లో,కళాకారుల గుండెల్లో పదిలంగా ఉంటారని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.ఈకార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, విజయవర్ధన్ రెడ్డి,వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, రంజిత్,రాజశేఖర్,శ్రీహరి రాజు,యుగంధర్ రెడ్డి, సత్యారెడ్డి,యాపర్ల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

శనివారం 01 ఫిబ్రవరి 2025

# లక్షల డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ నిరుద్యోగి పిడమర్తి రవి ఖబర్దార్

- వివేక్ వెంకటస్వామికి పాలెర్లుగా మారి మందకృష్ణ మాదిగపై పిడమర్తి రవి,గాలి వినోద్ కుమార్‌లు లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం
- ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ప్రదర్శనను చూసి పిడమర్తి రవి హుస్సేన్ సాగర్ లో దూకాలి
- కొమ్ము శేఖర్ మాదిగఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి



**హైదరాబాద్ జనవరి 31(ప్రజాక్షేత్రం):**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే లక్షల డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనలో బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్ళు పాల్గొని సచివాలయంను ముట్టడిస్తారని అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజకీయ నిరుద్యోగి బానిస పిడమర్తి రవి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శన విజయవంతానికి సమాజంలోని మేధావులు విద్యార్థి సంఘాలు ప్రజాస్వామిక వాదులు ఇస్తున్న మద్దతును చూసి ఓర్వలేక మాదిగ ప్రజలను తప్పుదోవ పట్టించడానికే పిడమర్తి రవి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నాడు వివేక్ వెంకటస్వామికి పాలేర్లుగా మారి అతను ఇచ్చిన ప్యాకేజీ తీసుకొని మందకృష్ణ మాదిగపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న గాలి వినోద్ కుమార్,పిడమర్తి రవి లు నోరు అదుపులో పెట్టుకోవాలని, మీరు ప్రవర్తిస్తున్న తీరు మాదిగ సమాజం గమనిస్తుందని, ఇలాగే మితిమీరి మాట్లాడితే ఎంఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడుని అని ఉస్మానియా యూనివర్సిటీలో చెప్పుకుంటూ తిరుగుతూ..మీపై మాదిగ జాతి ప్రజల్లో వ్యతిరేకత వచ్చేలా పిడమర్తి రవి వ్యవహరిస్తున్నాడని, ఈ విషయం మీరు కూడా గ్రహించాలని కోరుతున్నాము.రాజకీయ నిరుద్యోగి మారిన పిడమర్తి రవికి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగానే మాదిగ విద్యార్థులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఓయూ నాయకులు సామ్రాట్ అజయ్ మాదిగ, కోలా హరీష్ మాదిగ, చెరుకుపల్లి అనిల్ మాదిగ, రాజు మాదిగ,శోభన్,రవి మాదిగ,శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ మున్సిపల్ కమీషనర్‌గా గోపు గంగాధర్

**భీంగల్,జనవరి: 31(ప్రజాక్షేత్రం):**



భీంగల్ మున్సిపల్ నూతన కమీషనర్‌గా గోపు గంగాధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు కమీషనర్‌గా పనిచేసిన వై.రామకృష్ణ వరంగల్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. ఇదివరకే భీంగల్‌లో మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన గోపుగంగాధర్‌ను పలువురు పట్టణ ప్రముఖులు కలిసి సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం భీంగల్ మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్,మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ అంకిత్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఈనెల రెండవ తేదీనఅమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

- ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ సిబ్బంది



**రాజేంద్రనగర్,జనవరి 31(ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం లో బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి రెండవ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆలయ సిబ్బంది శుక్రవారం నాడు ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఆయనను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి శ్రీ నీరటి తన్వి రాజు ముదిరాజ్,ఆలయ డైరెక్టర్లు సందనవెల్లి శ్రీనివాస్,నీరటి అశోక్ ముదిరాజ్,గుండాల లావణ్య విశ్వనాథం,ఆలయ ఈఓ రామశర్మ,ఆలయ అర్చకులు చేగొమ్మ సత్య నారాయణ మూర్తి, అవినాష్ శర్మ,రక్షిత్ గౌడ్, నీరటి నరసింహ ముదిరాజ్,వికాస్ గౌడ్,అఖిల్, శశి కుమార్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరంలా మారిన సీఎం రిలీఫ్ ఫండ్



**రాజేంద్రనగర్,జనవరి 31(ప్రజాక్షేత్రం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కూడ గ్రామానికి చెందిన అనంతుల(సాకలి,) వెంకటయ్య కొద్ది కాలం క్రితం అనారోగ్య పరిస్థితుల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది అట్టి బిల్లులను సీఎం రిలీఫ్ ఫండ్ కు అర్జీ పెట్టుకోగా, అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అతని తరపున వతన కుమారుడికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరంలో మారాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో అందరికీ తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జడ్పిటిసి సభ్యులు నిరాటి రాజు,మాజీ ఎంపీటీసీ సందనవెల్లి శ్రీనివాస్,అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు నీరటి అశోక్, గుండాల లావణ్య విశ్వనాథం, రక్షిత్ గౌడ్,నీరటి నరసింహా, వికాస్ గౌడ్,అఖిల్,నర్కూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఊరడమ్మ తల్లి మా ఊరుని చల్లగా చూడు

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- భారీ సంఖ్యలో జన సమూహం
- భవిష్యవాణిని వినిపించిన జోగిని
- ఆకట్టుకున్న పోతురాజు విన్యాసాలు.



**పెద్దేముల్ జనవరి 31(ప్రజాక్షేత్రం):**

ఊరడమ్మ తల్లి మా ఊరుని చల్లగా చూడు అంటూ పెద్దేముల్ మండల పరిధిలోని తిముసాన్ పల్లి గ్రామంలో శుక్రవారం ఊరడమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతర వేడుకల్లో



గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల నుండి వచ్చిన ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జాతరను విజయవంతం చేశారు. ఈ క్రమంలో గ్రామంలోని మహిళలందరూ బోనాలు ఎత్తుకొని వీధి విధిన ఊరేగించి, గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని.. గ్రామానికి ఎలాంటి కీడు సంభవించొద్దని అమ్మవారికి తన భవిష్యవాణి వినిపించారు. ఈ నేపథ్యంలో పోతురాజు విన్యాసాలు గ్రామ ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో గ్రామ యువకులు, నృత్యాలతో ఆటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులను పట్టించుకోని అధికారులు

- టీ ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్

**రాజేంద్రనగర్,జనవరి 31(ప్రజాక్షేత్రం):**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాళీ మందిర్ హాస్టల్లో ఎస్సీ హాస్టల్ బిల్డింగ్ ఓనర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను ఖాళీ చేయాలని తెలపడంతో విద్యార్థులు టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ కు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో లక్ష్మి నివాస్ హాస్టల్ దగ్గరికి వెళ్లి బిల్డింగ్ ఓనర్‌తో మాట్లాడారు.ఓనర్ అద్దె రావట్లేదని అనేకసార్లు అధికారులకు సూచించిన పట్టించు కోవడంలేదని అందుకే నేను కాళీ చేస్తున్నానని ఎలక్ట్రికల్ బిల్లు రావడంలేదని అధికారులకు ఎంత అడిగినా పట్టించు కోవడంలేదని శుక్రవారం నాడు హాస్టల్ కాళీ చేయాలని ఓనర్ విద్యార్థులతో తెలిపినట్లు భవనం ఓనర్ తో లక్ష్మీనివాస్ మాట్లాడి గడువు ఇప్పించారు.ఈ సందర్భంగా డిడి కి కాల్ చేసి మాట్లాడితే డిడి వచ్చి మాట్లాడుతామని విద్యార్థులకు నచ్చ చెప్పారు.విద్యార్థులను భయభ్రాంతులకు గురించేయొద్దని ప్రభుత్వం ఇకనైనా పేద విద్యార్థుల పైన మమకారం చూపాలని విద్యార్థులకు చదువుకు దూరం చేసే కుట్రలో భాగమేనని టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మి నివాస్ అన్నారు.కార్యక్రమంలో టీ ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు రఘు ముదిరాజ్,ఏ సంపత్, సుధాకర్,టి ఎస్ ఎస్ ఓ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

మెదటిపేజీ తరువాయి

ప్రత్యేక ప్రణాళిక తో కెసిఆర్ ముందుకు సాగారని పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఆనాడు ప్రత్యేకంగా నిధులు విడుదల చేశామని అన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్య క్రమాలు చేపట్టామన్నారు. సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది కెటి రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టాణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు. దేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు.

పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణ లోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయ న్నారు. తెలంగాణ పట్టణాలకు పదేళ్లలో అనేక జాతీయ అవార్డు లు దక్కాయన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్ పర్సన్లు కౌన్సిలర్లుగా పట్టణాల అభివృద్ధి కోసం పని చేశారన్నా రు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారని చెప్పారు. పదవీ కాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలని.. మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు గెలిపించు కుంటా రన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గరైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ం చేసిన అభివృద్ధితో పట్టణాలతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగిందన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్ట ణాలు అభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనలు సానుకూలంగా ఉంటే రాష్ట్రం, పట్టణాలు అభివృద్ధి చెందు తాయన్నారు. గతంలో నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేసిన మనల్ని కాంగ్రెస్ మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని.. కానీ అదే నల్లగొండ పట్టణంలో నాలుగు నెలలుగా సిబ్బందికి జీతాలు లేకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నల్లగొండ పర్యటన తర్వాత నన్ను బచ్చగాడు అంటున్న మంత్రి.. సీనియర్ అయ్యుండి పట్టణ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. మోసపూరిత 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదన్నారు. టకీ టకీ మని పైసలు పడుతాయన్నారని.. కానీ, టకీ టకీ మని ఢిల్లీలో పైసలు పడుతున్నాయన్నారు. ఆరున్నర లక్షల కొత్త రేషన్ కార్డులను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు ఇవ్వనేలేదంటూ అబద్దాలు చెబుతుందన్నారు.

## బీఆర్ఎస్ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రా రెడ్డి



**వనపర్తి,జనవరి 31(ప్రజాక్షేత్రం):**

ప్రజా పాలన రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమని పెబ్బేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని,ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామసభల ద్వారా తెల్ల రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడం జరిగిందని,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు 5 లక్షలతో నిర్మించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ,రైతు భరోసా ఎకరానికి రూ.12 వేలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ పాలనను చూసి ఓర్వలేక పిచ్చి ఆలోచనలతో బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి ఎలాంటి అభివృద్ధి చేస్తా లేదని ఆరోపణలు చేయటం సరికాదని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి వెళ్లి తిరగండి అభివృద్ధి కనిపిస్తుంది.సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుస్తుంది.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గెలిచిన నెల రోజులలో ప్రతి గ్రామంలో రూ.10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించడం జరిగిందని, గ్రామాలలో సోలార్ విద్యుత్ దీపాలు గురుకుల పాఠశాల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే,మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్ గృహజ్యోతి ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అతికొద్ది కాలంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించటం జరిగిందని అన్నారు.


## న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన కట్టెల లింగస్వామి గారికి యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం




**నారాయణపురం,జనవరి 31 (ప్రజా క్షేత్రం):**

లా పూర్తి చేసి అడ్వకేట్ గా నిన్న సర్టిఫికేట్ అందుకున్న సర్వేల్ గ్రామానికి చెందిన కట్టెల లింగస్వామి(కలీం)కి సర్వేల్ గ్రామ దళిత విద్యార్థి, యువజనులు శాలువా కప్పి సన్మానించారు. ఎంఏ. బి. ఇడి చదివి, ప్రయివేట్ లెక్చరర్ గా పనిచేస్తూనే ఎల్.ఎల్.బి పూర్తి చేసి అడ్వకేట్ గా పట్టా అందుకున్న లింగస్వామి గారు నేటి విద్యార్థులకు ఆదర్శం అని అన్నారు. లెక్చరర్ గానే కాకుండా కలీం అనే పేరుతో కవిగా, రచయితగా సామాజిక సమస్యలపై స్పందిస్తూ కవితలు రాస్తూ,తన వంతుగా అన్ని సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ, గ్రామాలల్లో వివిధ సమస్యలపై,అదే విధంగా రాజ్యాంగం పైన,విద్యార్థులకు, యువతకు అవగాహనకల్పిస్తూ,సమాజంలో జరుగుతున్న అన్ని పోరాటాల్లో,ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ సామాజిక ఉద్యమకారుడిగా గుర్తింపు పొందాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళిత విద్యార్థి,యువజనులు యువ జర్నలిస్ట్ బోయ అనిల్ కుమార్ కట్టెల ప్రకాష్,పంది రాకేశ్,కట్టెల నవీన్ కుమార్, బోయ వంశీ,పంది చందు, కట్టెల ప్రశాంత్,కట్టెల పండు తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్‌లో వివాహ వేడుకలో వధూవరులను ఆశీర్వదించిన ముత్యాల సునీల్ కుమార్



**భీంగల్, జనవరి 31(ప్రజాక్షేత్రం):**

భీమ్‌గల్ పట్టణంలోని ఎల్ జె ఫంక్షన్ హాల్ లో మండల ఐకేపీ సీసీ పురస్తు నరేష్,రిపోర్టర్ పురస్తు లింబాద్రిల మేనకోడలి వివాహానికి శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు స్వామి,పట్టణ అధ్యక్షుడు జె జె నర్సయ్య,సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి,కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య,డీసీసీ డెలికేట్ కార్యదర్శి కుంట రమేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పర్స అనంతరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ వాక మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పల గణేష,సంతోష్,సతీష్, సాయిబాబా,జిషాన్,సయ్యద్ నవీద్,మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో పాల్గొన్న స్పీకర్,జిల్లా కలెక్టర్

**వికారాబాద్ జిల్లా,జనవరి 31**



(ప్రజాక్షేత్రం):శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా నేడు వికారాబాద్ పట్టణంలో జరిగిన హెల్మెట్ ఉపయోగంపై అవగాహన ర్యాలీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని. మద్యం సేవించి వాహనాలు నడ పొద్దని.మీ గమ్యస్థానాలను క్షేమంగా చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా సి ఎల్లయ్య



**శంకర్ పల్లి జనవరి 31(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన శంకర్‌పల్లి మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎల్లయ్య ఈ సందర్భంగా సి ఎల్లయ్య మాట్లాడుతూ మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శుల యొక్క సమస్యలు తీర్చడానికి ముందుంటానని తెలిపారు.

## శంకర్ పల్లి వార్డు సమస్యలను పరిష్కరిస్తా

- కమిషనర్ యోగేష్ నాయక్



**శంకర్ పల్లి జనవరి 31(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి వార్డు సమస్యలను పరిష్కరిస్తానని శంకర్‌పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ యోగేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వన్నెపాగ విజయ్ కుమార్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్, కమిషనర్ యోగేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకాశాన్నంటుతున్న బంగారం ధరలు

- ఒక్కరోజే 11వందలు పెరిగి రూ.84,900కి చేరిక



**న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం:**

బంగారం ధర పరుగులు పెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మొదలైన వేళ ప్రజలకు షాక్ ఇస్తోంది. పుస్తెలు చేయించడం కూడా కష్టమే అన్న తీరులో ధరలు దౌడు తీస్తున్నాయి. 10 గ్రాముల మేలిమి బంగారం ధర సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఒక్క రోజులోనే రూ.1100 పెరిగి దేశ రాజధాని దిల్లీలో రూ.84,900కి చేరింది. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో బంగారం ధరలు రెక్కలు రావడానికి కారణమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ పేర్కొంది. దేశీయంగా జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.79,390 ఉండగా.. నెల చివరకు రూ.5,510 మేర పెరగడం గమనార్హం. అటు కిలో వెండి ధర సైతం రూ.95 వేలు దాటింది. గురువారం వెండి కిలో రూ.94,150గా ఉండగా.. ఒక్కరోజులో ఏకంగా రూ.850 పెరిగింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2800 డాలర్ల మార్కు దాటి ఇంట్రాడేలో 2859 డాలర్లకు ఎగబాకింది. అదే సమయంలో మన రూపాయి బలహీనంగా ఉండడం బంగారం ధర పెరుగుదలకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఇప్పటికే భారీగా క్షీణించింది. దీన్ని అడ్డుకొనేందుకు, బంగారం దిగుమతులను నిరుత్సాహ పరిచేందుకు దిగుమతి సుంకాన్ని వచ్చే బ్జడెట్లో పెంచుతారనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉంది. అందువల్ల ధర మరింత పెరుగుతుందనే అంచనాతో కొనుగోలు చేసి ఉంచుతున్నారని అనలిస్టులు చెబుతున్నారు. ఒకవేళ ఎలాంటి మార్పులూ లేకపోతే బంగారం ధరలు దిగి రావొచ్చు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరిస్తుండడంతో వాణిజ్య యుద్ధ భయాలు ఉన్నాయి. ఇవి కూడా పసిడి ధర పెరిగేందుకు కారణం కావొచ్చని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.

## వాషింగ్టన్ డిసి విమాన ప్రమాదం

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం:**

అమెరికాలోని వాషింగ్టన్ డీసీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగిన ఘటన పై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీకొని, నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో 67 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'వాషింగ్టన్ డీసీలో జరిగిన ఘోర ప్రమాదంలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం నన్ను ఎంతో బాధించింది. మృతులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా. అమెరికా ప్రజలకు సంఘీభావంగా నిలబడతాం' అని మోదీ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్‌ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ (చిజీబరతినిణబినీని) సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమైంది. ఈక్రమంలోనే రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉండగా.. హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు.

# ప్రపంచంలో ఎక్కడ జరగని సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7 తేదిన హైదరాబాద్‌లో జరగనుంది

- మంద కృష్ణ మాదిగ




**భువనగిరి జనవరి 31(ప్రజాక్షేత్రం):**

ప్రపంచంలో ఎక్కడ జరగని సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగనుందని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం యదాద్రి భువనగిరి జిల్లా సన్నాహక డప్పుల ప్రదర్శన, సభకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద జరిగిన సభ కి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన ఆవేదన మన గోడు ఈ ప్రభుత్వానికి వినిపించేందుకు లక్షల డప్పులతో సిద్ధం అవుతున్నామన్నారు. గ్రామాల లో, ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలంటే డప్పే ముఖ్యమని లక్షల డప్పుల గుండె చప్పుడు ప్రభుత్వం వింటే మంచిదన్నారు. లేకుంటే భవిష్యత్తును వారే తేల్చుకోవాలన్నారు. హైదరాబాద్ సాంస్కృతిక ప్రదర్శన వచ్చే ప్రతి ఒక్కరు డప్పుతోనే రావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ముందుగా అమలు చేస్తా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరి మాటలకి తలవొగ్గి వర్గీకరణ అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆశలు నిరాశాలు చేసి ఉద్యోగులను భర్తీ చేస్తున్నారని మండిపడ్డారు. వర్గీకరణ అమలు చేయకుండా, ఉద్యోగాలు భర్తీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.సి వర్గీకరణ అడ్డుకుంటుంది మాలలలోని కొంత మంది స్వార్ధపారులని వాళ్లకు అంత శక్తి ఎలా వచ్చిందన్నారు. వర్గీకరణకు అనుకూలంగా మూడు కమీషన్లు తీర్పు ఇచ్చి వర్గీకరణ అనుకూలంగా మూడు సార్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారని చెప్పారు. ఎస్.సి వర్గీకరణ అడ్డుతగులుతుంది కాంగ్రెస్ పార్టీలోని మాలలే అన్నారు. బీసీలకు నాయకత్వం వహించిన ఆర్ కృష్ణయ్య పది ఏండ్లలో నాలుగు కండువాలు మార్చాడు పదవులు వచ్చాయి అన్నారు. ముప్పైఆరు సంవత్సరాలుగా ఏ పదవి తీసుకోలేదు, ఏ కండువా మార్చలేదన్నారు. అన్ని పార్టీలు, అందరూ ప్రధానమంత్రులు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నా అడ్డుకుంటుంది కాంగ్రెస్ పార్టీలోని మాలలే అన్నారు. ముల్లు అంనతరాములు, జి వెంకటస్వామి కుటుంబలే వర్గీకరణ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పెంచి పోషిస్తుంది మాలలేనన్నారు. కాంగ్రెస్ పార్టీలో సోనియాగాంధీ తర్వాత ఏక కాలంలో మూడు పదవులు తెచ్చుకున్న వారు మాలలే అని అది జి. వెంకట్ స్వామి కుటుంబం అన్నారు. ఎస్.సి వర్గీకరణ చేస్తే అమలు చేస్తే రేవంత్ రెడ్డి నీ పదవి తీసేస్తాం అని కాంగ్రెస్ పార్టీలోని మాలలు బెదిరిస్తున్నారని చెప్పారు.ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేల గొంతులు లక్షల డప్పుల ప్రదర్శనకి లక్షల లాదిగా డప్పులతో హైదరాబాద్‌కి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, సీనియర్ నాయకులు సందేల శ్రీనివాస్ మాదిగ, మంద శంకర్ మాదిగ, మీసాల గణేష్, దుబ్బ దానయ్య మాదిగ ,బోయ లింగస్వామి మాదిగ, జేరిపోతుల కరుణాకర్ మాదిగ, కొల్లూరి హరీష్ మాదిగ కోళ్ల జహంగీర్ మాదిగ ,నాగరం అంజయ్య మాదిగ బండారు రవివర్ధన్ మాదిగ, బట్టు రామచంద్రయ్య మాదిగ బర్రె జహంగీర్, వేముల అశోక్, కనుకుంట్ల జయ, రేణుక, నరికడప మధుమాదిగ ,సిర్పంగాసుభాష్ సిర్పంగా శివలింగం, గంద మల్ల మనోజ్ మాదిగ కొల్లూరి రాజు, దర్గాయి హరిప్రసాద్, బండారు శివశంకర్ మాదిగ, కనుకుంట్ల రమేష్ కోటి, మెడికొటేష్ పాల్గొన్నారు.

# నీళ్లమీద రేవంత్‌రెడ్డి నీచ రాజకీయం

- రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మేలు చేయాలి
- కేసీఆర్ పథకాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రైబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు. ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తి అయ్యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆసక్తికర మలుపు

- అప్రకటిత నేరస్థులగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు
- న్యాయస్థానంను ఆశ్రయించే అవకాశం?





**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

సంచలనం రేపుతున్న ఫోన్ల అక్రమ ట్యాపింగ్ కేసు దర్యాప్తు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. తప్పించుకు తిరుగుతున్న నిందితులపై ఒత్తిడి పెంచేందుకు పోలీసులు మరో ప్రయత్నం ప్రారంభించారు. ప్రొక్లెయిమ్డ్ అఫెండర్ అంటే ప్రకటిత నేరస్థుడు అస్త్రాన్ని ప్రయోగించే దిశగా కార్యాచరణను ఆరంభించారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దర్యాప్తును ముందుకు సాగనీయకుండా తప్పించుకు తిరుగుతున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావుతోపాటు మరో కీలక నిందితుడు శ్రవణ్‌రావును ప్రకటిత నేరస్థులుగా నిర్ధారించే దిశగా కసరత్తు చేపట్టారు.గతేడాది మార్చి 10న పంజాగుట్ట ఠాణాలో కేసు నమోదైన వెంటనే విదేశాలకు పారిపోయిన వారిద్దరు విచారణను ఎదుర్కోకుండా తప్పించుకు తిరుగుతున్నారు. వారిపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేయించే దిశగా పోలీసులు ప్రారంభించిన పక్రియను అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తమ పాస్‌పోర్టులను రద్దు చేయొద్దంటూ విదేశీ వ్యవహారాల శాఖ వద్ద దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. దర్యాప్తు ముందుకు సాగాలన్నా.. ఈ దందాలో రాజకీయ నేతల ప్రమేయంపై ఆధారాలు బహిర్గతం కావాలన్నా వారిని విచారించాల్సిన అవసరమేర్పడిందని పోలీసులు పేర్కొంటున్నారు. వారిని ఎప్పటిలోగా అరెస్ట్ చేస్తారంటూ న్యాయస్థానం ప్రశ్నించిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాలపై పోలీసులు దృష్టి సారించారు.విచారణకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న ఎవరినైనా ప్రొక్లెయిమ్డ్ అఫెండర్లుగా గుర్తించేందుకు పోలీసులు ముందుగా న్యాయస్థానం అనుమతి పొందాలి. పోలీసులది సరైన చర్యగా న్యాయస్థానం భావిస్తే తొలుత ఒక ఉత్తర్వు జారీ చేస్తుంది. దాని ప్రతులను నిందితుడి నివాసప్రాంతంతోపాటు బహిరంగ ప్రదేశాల్లో అతికిస్తారు. కొన్ని సందర్భాల్లో దినపత్రికల్లోనూ ప్రకటన ఇస్తారు. ఆ ఉత్తర్వు వెలువరించిన 30 రోజుల్లోగా నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరు కావాలి. రాకపోతే అప్పుడు ఆ నిందితుడిని ప్రొ÷–లకెయిమ్డ్ అఫెండర్‌గా న్యాయస్థానం గుర్తిస్తుంది. అలాంటి వారిని సాధారణ పౌరులెవరైనా సరే పట్టుకొచ్చి పోలీసులకు అప్పగించొచ్చు. అలాంటి నిందితుల ఆస్తుల్ని బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 85 కింద పోలీసులు జప్తు చేసే అవకాశముంటుంది.

సినిమా

ప్రజా క్షేత్రం

శనివారం 01 ఫిబ్రవరి 2025



# ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్



బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్‌ఆర్‌ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.

# భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.

# ప్రభాస్ వంటకాలకు ఆ హీరోయిన్ ఫిదా

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హోం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది. రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.



# స్టైలిష్‌తో అదరగొడుతున్న ఆ హీరో భార్య

పై ఫొటోలో అల్ట్రా స్టైలిష్ లుక్‌లో మెరిసిపోతున్నదెవరో గుర్తు పట్టారా? ఆమె ఓ టాలీ వుడ్ హీరో సతీమణి. పెళ్లికి ముందు పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. సహా యక నటిగానూ మెరిసింది. అయితే పెళ్లి తర్వాత కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్య మిచ్చింది. సినిమాలకు క్రమంగా దూరమైపో యింది. అయితే సోషల్ మీడియా ద్వారా అభి మానులతో టచ్‌లో ఉంటోంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ గ్లామర్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటో స్, వీడియోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు తెగ వైరలవుతున్నాయి. ఇందులో ఆమె అల్ట్రా స్టైలిష్ లుక్‌లో కనిపించింది. అది కూడా రాత్రి పూట రోడ్డు మీద పోజులిచ్చింది. వీటిని చూసిన సినీ అభి మానులు, నెటిజన్లు షాక్ అవుతున్నారు. హీరో సతీమణి ఇంత స్టైలిష్ లుక్‌లోకి మారిపోయిందేంటి? అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ అందాల తార ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు వరుణ్ సందేశ్ సతీమణి వితికా షేరు. వితిక 11 సంవత్సరాల వయస్సు లో బాలనటిగా తన నటన జీవితాన్ని ప్రారంభించింది. 2008లో అంతు ఇంతు ప్రీతి బంతు (తెలుగులో ఆడవారి మాట లకు అర్థాలే వేరులేలో కలర్స్ స్వాతి పాత్ర) కన్నడచిత్రంతో సినీరంగ ప్రవేశంచేసింది .ఆ తరువాత కన్నడలోనే 2009లో ఉల్లాస ఉత్సాహ సినిమాలో నటించింది. 2009లో ప్రేమించు రోజుల్లో అనే సినిమాతో టాలీవు డ్‌కు పరిచయమైంది. ఆ తర్వాత సందడి, ఝుమ్మంది నాదం, భీమిలి కబడ్డీ జట్టు, ప్రేమ ఇష్క్ కాదల్, పడ్డానండి ప్రేమలో మరి, మహాబలిపురం సినిమాల్లో హీరోయి న్‌గా, సహాయక నటిగా అలరించింది.



# కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది



డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామేత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్ గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30 న న్యూఢిల్లీలో జన్మిం చారు. రాశిఖన్నా మొద టి నుంచి కూడా బ్రిలి యంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్య తరగతి కుటుంబానికి చెంది న రాశి ఖన్నా,తొలుత ఉద్యో గం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనిం గ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాల లో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయ మైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోం ది. తెలుగులో పద్ధతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చి పోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330